క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న మణిపాల్‌రెడ్డి

చిగురుమామిడి: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మునిగాల మణిపాల్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని ఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మానం కార్యక్రమానికి అతిథిగా హాజరై మాట్లాడారు. కేజీబీవీ, సమగ్ర శిక్షా ఉద్యోగులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో పావని, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సింగిల్ విండో అధ్యక్షుడు జంగ వెంకటరమణారెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, రాజయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియాబస్రీ, పీఎస్ హెచ్ గంప చంద్రశేఖర్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ, బీఆర్‌ఎస్ వ్యతిరేక వైఖరి



మాట్లాడుతున్న గీకురు రవీందర్

చిగురుమామిడి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై బీజేపీ, బీఆర్‌ఎస్ వ్యతిరేక వైఖరి ప్రదర్శిస్తున్నాయని మాజీ జెడ్పీటీసీ, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ ఆరోపించారు. శుక్రవారం చిగురుమామిడిలో మాట్లాడారు. రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చకుండా, ఆర్డినెన్స్ అమలు కాకుండా పార్టీలు అడ్డుకుంటున్నాయని, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ బీసీ బిల్లు ఆమోదానికి కృషిచేయాలని కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు బీసీ బిల్లు ఎలా ఆమోదమైతుందనడం విడ్డూరమని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీసీ, ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు రామోజు రాజ్‌కుమార్, రాష్ట్ర యూత్ కార్యదర్శి గందె రమేశ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, నాయకులు పెసరి శ్రీనివాస్, గుజ్జుల రాజు, కూరెల్ల కిషోర్, అనువోజు బాల కృష్ణాచారి పలువురు పాల్గొన్నారు.

మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇల్లందకుంట: బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యుడు బీపీ మండల్ డే సందర్భంగా గోవాలో ఈ నెల 7న అఖిల భారత ఓబీసీ పదో మహాసభ నిర్వహించనున్నారు. ఈసందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఇల్లందకుంట బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ, కులసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతంచేయాలని కోరారు. కార్యక్రమంలో కారింగుల రాజేందర్, జంపాల రితేష్, చింతల కౌశిక్, రాజు, సాయి, రాజు, రామక్రిష్ణ, రాజు, చంద్రయ్య, గోవర్ధన్, శ్రావణ్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

6న చలో ధర్మపురి

గంగాధర: చేయూత పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న ధర్మపురిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే చొప్పదండి–ధర్మపురి నియోజకవర్గాల సన్నాహక సమావేశానికి తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ పిలుపునిచ్చారు. చొప్పదండి నియోజకవర్గ స్థాయి వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం శుక్రవారం గంగాధరలో నిర్వహించారు. సమావేశానికి అనిల్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు రూ.ఆరువేలు, వృద్ధులు, వితంతు, ఒంటరి మహిళలు, గీత, బీడీ కార్మికులకు రూ.నాలుగు వేలు చెల్లించాలనే డిమాండ్‌తో ధర్మపురిలో నిర్వహించే సమావేశానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు లాడెల్ల గోపాల్, వెల్మ బాపురెడ్డి, శనిగరపు కిషన్, చిలుముల రాజయ్య, తడగొండ శంకర్, గంగాధర రవి, దోమకొండ శ్రీనివాస్, బొడ్డు రాజేందర్, గంగాధర కొమురయ్య తదితరలు పాల్గొన్నారు.

పాము కలకలం

శంకరపట్నం: ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పాము కనిపించడంతో సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. కార్యాలయం ఆవరణలో పుట్ట ఉండడంతో పాము లోపలికి వచ్చినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

పైకప్పుపోయింది.. పట్టింపు ఏది?



చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి శ్మశానవాటిక ఆవరణలో నిర్మించిన రేకుల షెడ్డు పైకప్పు గాలి దుమారానికి కొట్టుకుపోయింది. వేసవిలో వీచిన ఈదురుగాలులకు కొట్టుకుపోయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి రేకులను సరిచేయకపోవడంతో అంత్యక్రియల సమయంలో మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు ఇబ్బందులుపడుతున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువు సమీపంలో దాదాపు రూ.11 లక్షలతో శ్మశానవాటిక నిర్మించారు. అయినప్పటికీ బోరుబావి, కరెంటు సౌకర్యం లేదని, నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. మౌలిక వసతులు కల్పించకుండానే బిల్లులు పొందారని గాలికి కొట్టుకుపోయిన రేకులు మళ్లీ పనికి రాకుండా పోయాయి. రెండేళ్లుగా ప్రత్యేకాధికారులు శ్మశానవాటికను పట్టించుకుంటలేరు, ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోడ్డును కమ్మేస్తున్న కొమ్మలు ప్రయాణానికి తిప్పలు



శంకరపట్నం: మండలంలోని ఇప్పలపల్లి–తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం రోడ్డును ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు కమ్మేస్తుండటంతో దారి కనిపించక వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. నిత్యం తిమ్మాపూర్, చిగురుమామిడి మండలానికి చెందిన ప్రజలు ఇప్పలపల్లి మీదుగా వివిధ పనుల నిమిత్తం కేశవపట్నంకు వస్తుంటారు. వరంగల్ వెళ్లేవారు ఈ దారి గుండా మండల కేంద్రం చేరుకొని అక్కడి నుంచి బస్సుల్లో వెళ్తుంటారు. ఇప్పలపల్లి, కరీంపేట రైతులు భయం భయంగా ప్రయాణం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు రోడ్డును కమ్మేస్తున్న చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు.



శంకరపట్నం: మండలంలోని కరీంపేటలో ఎస్సారెస్పీ కాలువపై నిర్మించిన వంతెన రెయిలింగ్ రెండు వైపులా ధ్వంసమైంది. రక్షణ గోడలు లేకపోవడంతో గతంలో గ్రామానికి చెందిన ఓ యువకుడు ద్విచక్రవాహనంతో కాలువలో పడిపోయాడు. సంబంధిత అధికారులు బ్రిడ్జికి ఇరువైపులా రెయిలింగ్ ఏర్పాటు చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
కవిత, ఇరిగేషన్ డీఈ, సెల్ నం.91778 12458

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి



మొక్క నాటుతున్న జాయింట్ డైరెక్టర్, కమిషనర్, అధికారులు

హుజూరాబాద్: పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ సాయినాథ్ అన్నారు. నివాస యోగ్యం, స్థిరమైన, పర్యావరణ అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేయడానికి చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం హుజూరాబాద్‌ను సందర్శించారు. పట్టణం నుంచి జమ్మికుంట ప్రధాన రోడ్డు వెంబండి మల్టీ లేయర్ ప్లాంటేషన్, రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగింపజేయించారు. మానవ మనుగడకు, భవిష్యత్ తరాల కోసం పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలన్నారు. అనంతరం ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమంలో భాగంగా నాటిన రెండు వందల మొక్కలను పరిశీలించి సంరక్షిస్తున్న సిబ్బందిని అభినందించారు. పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను వివిధ విభాగాధిపతులు, అధికారులు, వార్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో కమిషనర్ సమ్మయ్య, పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ సుధాకర్, టౌన్ ప్లానింగ్ అధికారి అభినవ్, సూపవర్‌వైజర్ అశ్విని గాంధీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన



అభినందిస్తున్న హెచ్‌ఎం

చొప్పదండి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2024- 25 విద్యా సంవత్సరం పదో తరగతి చదివిన విద్యార్థి దీకొండ యశ్వంత్ మహబూబ్‌నగర్‌లోని ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడని హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో మాట్లాడారు. చొప్పదండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన ఏకైక విద్యార్థి అని కొనియాడారు. యశ్వంత్‌ను ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్ పాష, వీరేందర్, శారద, సమత, కృష్ణ, లక్ష్మి, వేణుమాధవ్, ఫర్జానా పాల్గొన్నారు.

సైకిళ్లు పంపిణీ



జమ్మికుంటరూరల్: మండలంలోని తనుగుల గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పీఎం మోదీ కానుకగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరి ఈశ్వర్, బూత్ కమిటీ అధ్యక్షుడు వాసాల మల్లేశ్, యాద అనిల్, నాయకులు విజయ్, రమేష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్స్ అందజేత



మానకొండూర్: మండలంలోని చెంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రొసీడింగ్స్ అందజేశారు. అర్హులకు విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు అందుతాయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయిరి దేవయ్య, గొల్లన కొమురయ్య, కాని గంటి మల్లికార్జున్, వంగల మధుసూదన్ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవం



మాట్లాడుతున్న రమాదేవి

మానకొండూర్: మండలంలోని అన్నారం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వేజర్ రమాదేవి మాట్లాడారు. పుట్టిన శిశువుకు తల్లిపాలు పట్టించాలని, గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని, తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి అశ్విని, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, అంజలి రాజేశ్వరి, విజయ, కె. అరుణ తదితరులు పాల్గొన్నారు.

రేపు రేషన్‌కార్డుల పంపిణీ

శంకరపట్నం: మండలంలో ఆదివారం రేషన్‌కార్డులు పంపిణీకి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరుకానున్నారని ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు. శుక్రవారం కేశవపట్నంలోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌ను అధికారులు పరిశీలించారు.

క్రైం వార్తలు

రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

శంకరపట్నం: మండలంలోని తాడికల్ శివారులో శుక్రవారం జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. అంబాల్‌పూర్ గ్రామానికి చెందిన గుడిసె రవి బైక్‌పై కేశవపట్నం నుంచి తాడికల్‌వైపు వెళ్తుండగా ఆగివున్న లారీని ఢీకొట్టాడు, ఇదే సమయంలో ఆటోను కారు ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరితోపాటు ఆటోడ్రైవర్‌కు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై శేఖర్‌రెడ్డి గాయపడినవారిని 108 వాహనాల్లో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు.

ట్రాక్టర్‌కు నిప్పు

వీణవంక: మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన రైతు బావు రాజమల్లు ట్రాక్టర్‌కు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయిందని పోలీసులు తెలిపారు. వ్యవసాయ పనులు ముగించుకొని ట్రాక్టర్‌ను ఇంటి ఎదుట పెట్టి కరీంనగర్‌లోని ఆసుపత్రికి వెళ్లాడు. గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌పై డీజిల్ పోసి నిప్పంటించారు. కుటుంబీకులు గమనించి డయల్ 100 సమాచారం అందించారు. సుమారు రూ.80 వేల నష్టం వాటిల్లిందని, బాధితుడి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఆవుల తిరుపతి వివరించారు.

ఇసుక డంపు సీజ్

వీణవంక: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో భారీగా ఇసుక డంప్‌ను రెవెన్యూ, పోలీసులు సీజ్ చేశారు. 349 సర్వే నంబర్‌లో అక్రమంగా కొందరు వ్యక్తులు సుమారు 130 ట్రాక్టర్ల ఇసుక నిల్వ చేశారు. ఇసుక డంపు సీజ్ చేసి తహసీల్దార్‌కు నివేదిక అందించామని గిర్దావర్ రవీందర్ తెలిపారు.

సన్మానం

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లికి చెందిన చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దూడ పాక శ్రీనివాస్ ఇటీవల ఎల్ఎల్‌బీ పూర్తి చేసుకొని తెలంగాణ బార్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అనంతరం న్యాయవాది వృత్తి ప్రారంభించిన సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచులు రాజ్‌కుమార్, రమేష్, సదానందం, రవీందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

ఎంపీడీవోగా పదోన్నతి

ఇల్లందకుంట: ఇల్లందకుంట ఎంపీవో ఎస్.రాజేశ్వర్‌రావు ఎంపీడీవోగా పదోన్నతి పొందారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడే విధులు నిర్వహించిన పుల్లయ్య ఉద్యోగ విరమణ చేయడంతో రాజేశ్వర్‌రావుకు పదోన్నతి కల్పించి ఇక్కడే పోస్టింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఎంపీడీవోకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఏపీఎంగా శ్రీనివాస్

శంకరపట్నం: శంకరపట్నం ఏపీఎంగా శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా సీసీలు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేసిన సంపత్ బదిలీపై వెళ్లారు.

నియామకం

రామడుగు: మండలంలో కొక్కెరకుంట గ్రామానికి చెందిన శ్యాంసుందర్‌రెడ్డిని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం చేస్తూ సంస్థ గౌరవ ప్రచారక చైర్మన్ మాజీద్ ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి శ్యాంసుందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కురుమ సంఘం ఎన్నిక

చొప్పదండి: పట్టణంలోని కురుమ సంఘం అధ్యక్షుడిగా పెద్ది బక్కయ్య, ఉపాధ్యక్షుడిగా బండారి రాజేశం, మెంబెర్స్‌గా పెద్ది శంకర్, రాములు, ఇరుమాండ్ల లచ్చయ్య, గుంటి రాజయ్య ఎన్నికయ్యారు. శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో రాజన్నల రాజు, ఏఎంసీ డైరెక్టర్ గొస్కులా కొమురయ్య, యూత్ అధ్యక్షుడు జిట్టు కుమార్, కుల పెద్దలు బీరయ్య రవి, ప్రదీప్, సతీష్ పాల్గొన్నారు.

నేడు ప్రత్యక్ష ప్రసారం

చొప్పదండి: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి విడుదల ప్రత్యక్ష ప్రసారం శనివారం ఉదయం పది గంటలకు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేశామని ఏవో వంశీకృష్ణ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్తలు, తదితరులు హాజరవుతారని, కార్యక్రమాన్ని రైతులు విజయవంతం చేయాలని కోరారు.

అద్దెకు డ్రమ్ సీడర్ యంత్రం

హుజూరాబాద్: కూలీల కొరతతో ఇబ్బంది పడుతున్న రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అద్దెకు డ్రమ్ సీడర్ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని హుజూరాబాద్ ఏఈవో నిఖిల్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పని రోజులు, విత్తన మోతాదు తగ్గుతుందన్నారు. ఎకరాకు సుమారు రూ. ఎనిమిది వేలు ఆదా చేసుకోవచ్చని, రైతులు హుజూరాబాద్ రైతువేదిక కార్యాలయం సంప్రదించాలన్నారు.

రేపు జిల్లాస్థాయి యోగాసన పోటీలు

కరీంనగర్‌స్పోర్ట్స్: జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3న జిల్లా స్థాయి యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ముత్యాల రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులు, మహిళల సీనియర్ విభాగంలో 18 నుంచి 25 సంవత్సరాలు, 25 నుంచి 35, 35 నుంచి 45, 45 నుంచి 55 సంవత్సరాల వారీగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన వారిని ఆగస్టు 7, 8ల్లో ఆదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.



ఈతమొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అధికారులు, నాయకులు

వెలిచాలలో వన మహోత్సవం

రామడుగు: ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. మండలంలోని వెలిచాల ఈత వనంలో శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వర్షాలు బాగా కురవాలంటే మొక్కలు పెంపకంతో పాటు వాటిని సంరక్షించాలని సూచించారు. అనంతరం ఎల్లమ్మతల్లిని దర్శించుకోగా సంఘం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ శ్రీధర్, ఎంపీడీవో రాజేశ్వరీ, ఏపీవో రాధ, ఎస్సై రాజు, మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, మాజీ సర్పంచ్ కాడె శంకర్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కుంకుమపూజ



కుంకుమపూజలు చేస్తున్న మహిళలు

జమ్మికుంట: పట్టణంలోని శ్రీకన్యాకాపరమేశ్వరి, శ్రీవిశ్వేశ్వరస్వామి ఆలయాల్లో శుక్రవారం సామూహిక కుంకుమపూజ నిర్వహించారు. మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలతోపాటు ఒడిబియ్యం, కుంకుమార్చనలతో మొక్కులు చెల్లించుకున్నారు.



ప్రత్యేక పూజల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

హుజూరాబాద్: పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో శుక్రవారం ముందస్తు వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వరలక్ష్మి విగ్రహాన్ని పూలు, తోరణాలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వేణుమాధవ్, ప్రిన్సిపాల్ ముంజాల సంగీత తదితరులు పాల్గొన్నారు.

బీసీ బహిరంగ సభకు తరలిరావాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

చిగురుమామిడి: కరీంనగర్‌లో నిర్వహించే బీసీ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ కోరారు. శుక్రవారం చిగురుమామిడిలో బీఆర్‌ఎస్ మండల నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ నెల 8న బీఆర్‌ఎస్ నిర్వహించే బీసీల బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లోని గడపగడపకూ వెళ్లి బీసీ బిడ్డలను చైతన్యం చేయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా విద్యా, వైద్య రంగాల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజయ్య, బీసీ నాయకులు రామోజు కృష్ణమాచారి, మండల బీసీ సంఘం ఉపాధ్యక్షుడు పెసరి రాజేశం, రైతు బంధు మాజీ చైర్మన్ పెనుకుల తిరుపతి, మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు హన్మాండ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు



మానకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్, మెమోరీ ట్రైనర్, డాక్టర్ వేణు కుమార్ ప్రత్యేక తరగతులు నిర్వహించారు. మెమోరీ టెక్నిక్స్, స్క్రీన్ టైం(ఫోన్/టీవీ), క్రమశిక్షణ, కెరీర్ గైడెన్స్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని భవిష్యత్‌లో గొప్పవారు కావాలని కోరారు. లక్ష్యాలను చేరుకోవడానికి పరిస్థితులు అడ్డంకి కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ రుమాన, అధ్యాపకులు పాల్గొన్నారు.

అమెరికా అధ్యక్షుడి చిత్రపటం దహనం



శంకరపట్నం: దేశ ఉత్పత్తులపై భారీ సుంకం విధించడాన్ని నిరసిస్తూ సీపీఎం నాయకులు శుక్రవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిత్రపటాన్ని కేశవపట్నంలో దహనం చేశారు. అనంతరం కరీంనగర్–వరంగల్ రహదారిపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు ముకుందరెడ్డి, మండల కార్య దర్శి రాజిరెడ్డి, యుగేందర్, చక్రపాణి, బుచ్చయ్య, తిరుపతి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.